క్లుప్తంగా

పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

నాంపల్లి : పంటల సాగులో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మునుగోడు ఏడీఏ ఎల్లయ్య అన్నారు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో మంగళవారం పత్తి, వరి, మిర్చి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనాలను చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు అవినాష్, గుమ్మడపు రామేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి : మండలంలోని రాజ్యానాయక్‌తండాకు చెందిన శ్రీరాములు మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామావత్ రాజునాయక్ పరామర్శించి 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పంతునాయక్, మంగ్యా, దీప్లనాయక్, శివ, చందర్, బీచ్యా, శక్రునాయక్ ఉన్నారు.

వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సతీష్



నియామకపత్రం అందుకుంటున్న సతీష్

చండూరు : తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా చండూరు మండలం చామలపల్లి గ్రామానికి చెందిన ఇరుగుదిండ్ల సతీష్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దుండుగుల రాజ్యలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు సతీష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఏఓ బాధ్యతల స్వీకరణ

మర్రిగూడ : మర్రిగూడ మండల వ్యవసాయాధికారిణిగా హేమలత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె డిండి మండలం నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఓ అవుల స్పందన గత వారం క్రితమే హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల సీడ్ ల్యాబ్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలపై ఏమైనా సందేహాలుంటే తనను నేరుగా సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.


కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

మునుగోడు: మునుగోడులో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టినా అఖిలపక్ష పార్టీల రిలే నిరాహార దీక్ష రెండో రోజు మంగళవారం కొనసాగింది. దీక్షలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కూర్చోగా పలువురు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పందుల అంజయ్యగౌడ్, మాదగోని నరేదంర్‌గౌడ్, బొల్లారి రమేష్, కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈకి వినతి

మర్రిగూడ: విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని కుదభక్షపల్లి గ్రామానికి చెందిన రైతులు మంగళవారం ఏఈ రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కుదభాక్షపల్లిలోని పెరుమార్ల బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న కనెక్షన్ల కంటే ప్రభుత్వ అనుమతి పొందని కనెక్షన్లు కూడా ఉన్నాయని తెలిపారు. దీంతో మిగతా వ్యవసాయ బావుల మోటార్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

నర్సింహ మృతి తీరని లోటు



నివాళులర్పిస్తున్న నంద్యాల నర్సింహారెడ్డి

నల్లగొండ టౌన్ : సీపీఎం సీనియర్ నాయకులు పజ్జూరి నర్సింహ మృతి కల్లుగీత కార్మికులకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. కతాల్‌గూడెంలో అనారోగ్యంతో మృతిచెందిన నర్సింహ పార్థీవ దేహాన్ని మంగళవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు సయ్యద్‌హాషం, పాలడుగు నాగార్జున, ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, దండెంపల్లి సరోజ, భూతం అరుణకుమార్, కొండ వెంకన్న, పనస చంద్రయ్య, యాదయ్య పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

నల్లగొండ టౌన్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ చేస్తున్న దీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం స్పందించకుంటే వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీడిమెట్ల రవీందర్, మట్టయ్య, శ్రీశైలం, మూసపాటి కమలమ్మ, రాంబాబు, వెంకన్న, వెంకటేశ్వర్లు, కొండల్, కిరణ్ పాల్గొన్నారు.

అధునాతనం.. వైకుంఠధామం

- రూ. కోటిన్నర వ్యయంతో నిర్మాణ పనులు పూర్తి
- చివరి మజిలీ సాఫీగా సాగేలా మెరుగైన సౌకర్యాలు
- త్వరలో ప్రారంభించేందుకు అధికారుల ఏర్పాట్లు

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీ ప్రజలందరి చివరి మజిలీ కష్టాలు త్వరలో తీరబోతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని పాత శివనేనిగూడెం వెళ్లేదారిలో చేపట్టిన వైకుంఠధామం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. రూ. కోటిన్నర వ్యయంతో అధునాతనంగా నిర్మించిన వైకుంఠధామాన్ని త్వరలో ప్రారంభించేందుకు మున్సిపాలిటీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత రూ.24లక్షల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. మున్సిపాలిటీ జనాభాకు అనుగుణంగా వసతులు ఉండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.కోటిన్నరకు పెంచి నిర్మాణ పనులు పూర్తి చేయించారు. అందుకు అనుగుణంగా వైకుంఠధామం మెరుగైన సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా రూపుదిద్దుకుంది.



చిట్యాల: ప్రారంభానికి సిద్ధమైన వైకుంఠధామం



నిర్మాణం పూర్తయిన దహనవాటికలు



వైకుంఠధామానికి వెళ్లే దారిలో యోగముద్రలో ఉన్న శివుడి విగ్రహం

సత్వరమే మరణ ధ్రువీకరణ పత్రం జారీ

మున్సిపాలిటీ పరిధిలో మృతిచెందిన వారికి వెంటనే డెత్ సర్టిఫికెట్ అందించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మృతుల వివరాలను మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడే బుర్రేల్ గ్రౌండ్ యాప్‌లో నమోదు చేస్తారు. ఆ వివరాల ఆధారంగా సత్వరమే మరణధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు.

వసతులివే..

ఈ వైకుంఠధామానికి వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మించారు. లోపలికి వెళ్లగానే ఆహ్లాదం కలిగించేలా మొక్కలు నాటడంతో పాటు యోగముద్రలో ఉన్న భారీ శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వర్షాలు వచ్చిన ఇబ్బందులు లేకుండా పైకప్పుతో కూడిన దిపుండు కల్లం వేదికతో పాటు మూడు దహన వాటికలను నిర్మించారు. దహన సంస్కారాల్లో పాల్గొనేందుకు వచ్చిన వారికి వెయిటింగ్ హాల్, మరుగుదొడ్లు, స్నానాల గదులు నిర్మించారు. సొంత ఇల్లు లేని వారు ఇక్కడే ఉండి పది రోజుల వరకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించుకునే విధంగా గదులు, దశదిన కర్మ కార్యక్రమానికి ప్రత్యేక గదిని నిర్మించారు. దహన వాటికలకు వెళ్లే దారంతా వివిధ రకాల పూల మొక్కలు నాటారు.

ప్రజలకు మెరుగైన వసతులు



మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలతో వైకుంఠధామం నిర్మాణ పనులు చేయించాం. కోటిన్నర రూపాయల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించి పూర్తి చేశాము. వైకుంఠధామాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

– కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్

ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలనే బీఆర్ఎస్ ప్రభుత్వ ఉద్దేశమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎల్.వేణుగోపాల్‌రెడ్డి, అరుంధతి, డాక్టర్ ప్రదీప్‌బాబు, శేషాదేవి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.



తిప్పర్తిలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

బీఆర్ఎస్ హయాంలోనే ప్రజలకు మెరుగైన వైద్యం

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ వైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానన్నారు. చండూరులో త్వరలోనే 30 పడకల ఆస్పత్రిగా అపగ్రేడ్ చేసుకోబుతున్నామని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో రూ.కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్డీఓ కార్యాలయ ప్రారంభానికి మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి రాబోతున్నారని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగెడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కమిషనర్ ముజాయిద్దీన్, వైద్యాధికారి డాక్టర్‌రాజు, సర్పంచ్ ఇడెం రోజా, కౌన్సిలర్లు వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కొన్‌రెడ్డి యాదయ్య, వహీద్ ఉన్నారు.



చండూరు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మాట్లాడుతున్న కూసుకుంట్ల

కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

మునుగోడు: అసంఘటిత రంగ కార్మికులను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డెంకాని రాహుల్‌గౌడ్ అన్నారు. మునుగోడులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతో మంది ప్రాణత్యాగాలకు చలించిపోయిన సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ప్రభుత్వం దోచుకుతింటుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు రాచకొండ భార్గవ్, ప్రభుదాస్, క్రాంతి, గణేష్, శివ, నవీన్, శ్రీధర్, దిలీప్, శ్రవణ్, సమీర్, మధు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాహుల్‌గౌడ్

బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోస్టుకార్డు ఉద్యమం



కేతేపల్లిలో పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



పోస్టుకార్డులు పంపిణీ చేస్తున్న దైద రవీందర్

కేతేపల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన విధానాన్ని వివరిస్తూ పోస్టుకార్డుపై ముద్రించి ప్రగతిభవన్‌కు పంపే కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులు కేతేపల్లిలో ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎ.మహేందర్‌రెడ్డి, కోట పుల్లయ్య, జటంగి వెంకటనర్సయ్య యాదవ్, పి.సుధాకర్‌రెడ్డి, అల్లి అంజన్‌యాదవ్, ఎన్.కిరణ్‌గౌడ్, కోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐదు స్కీంలతో అధికారం ఖాయం

నకిరేకల్ : ఐదు గ్యారంటీ స్కీంల అమలు అనే ప్రచార అస్త్రంతో తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. తిరగబడదాం..తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ చేసిన మోసాలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోస్టుకార్డుపై ముద్రించి ప్రగతి భవన్‌కు పంపే కార్యక్రమాన్ని మంగళవారం నకిరేకల్ శివారు బాబాసాహెబ్‌గూడెంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తల శ్రీనివాస్, యూసఫ్, అబ్దుల్ మాజిద్, చనగాని రాజశేఖర్‌గౌడ్, వంటిపాక నక్షత్, వంటిపాక ప్రసాద్, పందిరి సతీష్, రమేష్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నకిరేకల్ : చేనేత కార్మకుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తోందని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం నకిరేకల్‌లో జరిగిన చేనేత సహకార సంఘం సాధారణ మహాసభలో ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు ఆధునిక పద్ధతిలో వస్త్రాలను నేయడానికి ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆ సంఘ పర్సన్ ఇన్‌చార్జి జె.రంజిత్ అధ్యక్షతన జరిగిన సభలో రావిరాల మల్లయ్య, ముడుదుడ్ల సత్తయ్య, చిలుకురి లక్ష్మీనర్సయ్య, మేనేజర్ పులిపాటి యాదగిరి, చిలుకురి లక్ష్మీనర్సయ్య, చిలుకురి జనార్దన్, పోట్టబత్తుల వెంకటేషం, చిలుకురి అంజయ్య, దొంత పద్మయ్య పాలొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్

ఒకరికి తీవ్ర గాయాలు

శాలిగౌరారం : పొక్లెయిన్‌ను ఢీకొని ఓ ద్విచక్రవాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన మాచర్ల సందీప్ బైక్‌పై నకిరేకల్‌కు బయలుదేరాడు. మా ర్గమధ్యలో రహదారిపై నిలిచి ఉన్న ప్రొక్లెయిన్‌ను సందీప్ వెనుకనుంచి వేగంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు 108 వాహనంలో నకిరేకల్ , అక్కడి నుంచి నల్లగొండ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు అతడిని హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

హైవేపై లైట్స్ ఏర్పాటు చేయాలి

చిట్యాల: మండల పరిధిలోని జాతీయ రహదారిపై లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీటీసీ సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ మంగళవారం నేషనల్ హైవే అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధి పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే క్రాసింగ్ రోడ్డు వద్ద, ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని యూటర్న్ వద్ద పాదచారులు రోడ్డుడ క్రాసింగ్ చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

నిత్యావసర సరుకులు, ఆర్థికసాయం అందజేత

మునుగోడు: నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన జాజుల వెంకటేష్‌కు మంగళవారం గ్రామంలోని యువత రూ.5వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న వెంకటేష్‌కు ఐదేళ్ల క్రితం నోటి క్యాన్సర్ రాగా.. చికిత్స కోసం రూ.5లక్షలకు పైగా ఖర్చు చేశాడు. వైద్యం కోసం అప్పులు చేసి తినడానికి తిండిలేని స్థితిలో ఉన్న వెంకటేష్‌కు గ్రామంలోని పలువురు యువకులు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి విరాళాలు సేకరించి నిత్యావసర సరుకులు, నగదు సాయం అందజేశారు. కార్యక్రమంలో నీళ్ల రాజుగౌడ్, మందలు సాయికిరణ్, ఉప్పల నాగరాజు, కొప్పు రామక్రిష్ణ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

రామగిరి(నల్లగొండ): ఎన్ఎస్‌యూఐ నల్లగొండ నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మనిమద్దె సాయిరాం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పులుసు నాగార్జునగౌడ్, పట్టణ అధ్యక్షుడిగా బైరు ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి నల్లగొండలో వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



నల్లగొండలో కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

నకిరేకల్ : అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లో చేపట్టిన సమ్మె మంగళవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు సీఐటీయూ నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, సంఘ ప్రతినిధులు లక్ష్మి , తరలా శోభారాణి, లూర్తు మేరీ, అండాలు, లలిత, లతీఫా, జయమ్మ, అరుణా, సుష్మిత, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి



నల్లగొండలో దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు

కనీస వేతనం ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగులంతా దళిత బహుజనులేనని పేర్కొన్నారు. వారికి కనీస వేతనం అమలు చేసి, ఈఎస్ఐతో పాటు ఉద్యోగ భద్రతకల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, విజయలక్ష్మి, అద్దంకి నర్సింహ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో మృతిచెందిన కుటుంబాలకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్థికసాయాన్ని అందజేశారు. పట్టణంలోని 3వ వార్డు శేషమ్మగూడేనికి చెందిన షేర్ల శౌరిల్ల, 4వ వార్డు కేశరాజుపల్లికి చెందిన మేడిశెట్టి వెంకటమ్మ మృతిచెందారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఎంపీ పంపిన నగదు రూ.20వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోగరి ఆనంద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

రామగిరి(నల్లగొండ): సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరింది. ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలాజీ నాయక్ మాట్లాడుతూ తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఈలు గురువరావు కూకుట్ల నరసింహ, సంఘం బాధ్యులు తిరందాసు సంతోష్‌కుమార్, భీమ్లా నాయక్, నాగరాజు, పానుగోటి రవీందర్‌రావు, కళ శ్రీనివాసరావు, ఇటికాల రమేష్‌కుమార్, చౌడోజు శ్రీధర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలి

చండూరు : బీసీల వ్యతిరేకి బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కావలి అంజనేయులు అన్నారు. మంగళవారం చండూరులో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ మేకల వెంకన్న, యాదయ్య, సైదులు, దాసరి అంజయ్య, నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

చిట్యాల: మండలంలోని ఆరెగూడెం గ్రామం నుంచి ప్రగతి కాటన్ మిల్లు ముందు నుంచి ముత్యాలమ్మగుడికి వెళ్లే దారిని కొందరు రైతులు ఆక్రమించారని, సర్వే చేయించాలని కోరుతూ మంగళవారం ఆ గ్రామ అఖిల పక్ష నాయకులు తహసీల్దార్ దశరథకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాములు, పిశాటి మాధవరెడ్డి, రాచమల్ల జానయ్య, కొలను జనార్దన్‌రెడ్డి, నాగంపల్లి కిషోర్, మురాల శేఖర్ పాల్గొన్నారు.

ఏపీ తరహాలో అమలు చేయాలి

నకిరేకల్ : ఏపీ తరహాలో ఆటో డ్రైవర్లకు తక్షణమే రూ.10వేల ఇన్సూరెన్స్ చెల్లించాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా జరిగిన నకిరేకల్, కేతేపలి మండలాల ఆటోడ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో పీఆర్‌పీఎస్ నాయకులు దుర్గం జలందర్, శ్రీనివాస్, పటేల్, చిట్టిమళ్ల శ్రవణ్, గరవీందర్‌గౌడ్, ప్రదీప్ పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ టూటౌన్ : కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ కార్మిలందరినీ రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను రెగ్యులరైజ్ చేసే వరకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలని, రెండో పీఆర్సీ, మధ్యంతర భృతి మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.15 లక్షలు ఇచ్చి, వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కార్మికులు పెరిక అంజమ్మ, పెరిక కృష్ణ, మాచర్ల సైదులు, చింతకాయల సంతోష్, కత్తుల కృష్ణవేణి, కత్తుల సుజాత, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలి

నాంపల్లి : నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిల పక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన నాంపలి మండలాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు నాంపల్లి చంద్రమౌళి, సాయిరాం, గుమ్మడి రవీందర్‌రెడ్డి, బుషిపాక నర్సింహ, పన్నల మల్లయ్య, పెరమాళ్ల రాజు, యాదగిరి, శివగౌడ్, శ్రీను పాల్గొన్నారు.



నాంపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్ష నాయకులు

మహిళల ఓట్ల కోసమే బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ రాష్ట్రంలో మహిళల ఓట్ల కోసమే బీఆర్ఎస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే టికెట్లలో మహిళలకు ఎన్ని కేటాయించారో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే మహిళలకు తగిన ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను ఆర్థికంగా నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



నార్కట్‌పల్లి : వేడుకలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి



అంబారిపేటలో ప్రదర్శనగా వెళ్తున్న గ్రామస్తులు

నార్కట్‌పల్లి : నాయీ బ్రాహ్మణ కులస్తులు మంగళవారం మండల కేంద్రంలోఎల్లమ్మ తల్లి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని ప్రధాన వీధుల నుంచి ప్రదర్శనగా ఆలయం వద్దకు చేరుకుని నైవేద్యం సమర్పించారు. భక్తులు అమ్మవారికి మూగజీవాలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శ్రీనివాస్, మారయ్య, సైదులు, చెన్నరపు సత్తయ్య, ప్రజ్ఞాపురం రాములు, గడ్డం వెంకటేశ్వర్లు, అమరవాది రాజు, ప్రజ్ఞాపురం పాపయ్య, గణేష్, సైదులు, భిక్షం చెన్నరపు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

శాలిగౌరారం : మండలంలోని అంబారిపేట గ్రామంలో మంగళవారం మహంకాళమ్మ, మారెమ్మ, పాపమ్మ దేవతల బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ఆయా దేవతల ఆలయాలను ఉత్సవ నిర్వాహకులు రంగులు, విద్యుద్దీపాలు, మామిడితోరణాలతో అందంగా అలంకరించారు. ఆలయం వద్ద స్థానిక సర్పంచ్ భీరం శోభానర్సిరెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.